క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పితృ వియోగం

- నివాళులర్పించిన ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ



నివాళులు అర్పిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

గంగవరం: మండలంలోని కల్లుపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు దేవేంద్రనాయుడు, సభాపతి తండ్రి మునిరత్నంనాయుడు(75) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. టీడీపీకి కంచుకోటగా ఉన్న కల్లుపల్లెలో కమ్మ సామాజిక వర్గం దాదాపు 10 కుటుంబాలు గత 2019 ఎన్నికల ముందు వైఎస్సార్‌సీపీలో చేరాయి. అందులో ఈ కుటుంబమే ప్రధానం. గత సార్వత్రిక ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు అన్నింటా వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థుల గెలుపు కోసం ఈ కుటుంబసభ్యులందరూ కృషి చేశారు. అదే కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న మునిరత్నంనాయుడు మరణవార్త సమాచారం తెలుసుకున్న ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ కల్లుపల్లెకు వెళ్లి, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, గోపిక్రిష్ణ, వెంకటరమణనాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన రామకోటి



గడ్డంవారిపల్లెలో నిర్వహిస్తున్న రామకోటి

చౌడేపల్లె: మండలంలో గడ్డంవారిపల్లె సమీపంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ ధర్మకర్త మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 5 నుంచి నిర్విరామంగా రామకోటి గీతాలాపన ప్రారంభించారు. భక్తులకు అన్నదానం చేశారు.

గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠ

చౌడేపల్లె: స్థానిక పలమనేరు మార్గంలోని నేతాజీనగర్ వద్ద గ్రామదేవతలు కుంటిగంగమ్మ, నల్లగంగమ్మల విగ్రహాలను మంగళవారం వేదపండితులు ఆనందాచార్యుల ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ఠ చేశారు. భక్తులు తీర్థప్రసాదాలను అందజేశారు.

కేంద్ర బలగాల కవాతు



సదుం: మండల కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలు మంగళవారం కవాతు నిర్వహించాయి. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అందరూ సహరించాలని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ కృష్ణారెడ్డి కోరారు. అలాగే చెరుకువారిపల్లె, అగ్రహారం, నడిగడ్డ, గొంగివారిపల్లె గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఎస్‌ఐ మారుతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం



ఓటుహక్కుపై నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీ

పెద్దపంజాణి: సామాన్యుడి వజ్రాయుధం ఓటు అని, రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు రెడ్డెమ్మ అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో సంఘమిత్రలు, వీఓ లీడర్లకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. సీసీలు వసంత, శ్రీనివాసులు, చిన్నా, సుగుణ, హేమలత, సిబ్బంది సులోచన పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

కుప్పం: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని బాబునగర్‌లో ఆ శాఖ అధికారులు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. గ్యాస్ వల్ల అకస్మాత్తుగా వచ్చే అగ్ని ప్రమాదాలను ఎలా నియంత్రించాలో ప్రదర్శనపూర్వకంగా తెలియజేశారు. అగ్నిమాపక అధికారి ప్రవీణ్ కుమార్, సిబ్బంది రెడ్డన్న, నరేష్, కృష్ణయ్య, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరేశలింగం పంతులు జయంతి

పుంగనూరు: సమాజంలోని సాంఘిక దురాచారాల నిర్మూలనకు కృషి చేసిన కందుకూరి వీరేశలింగం పంతులు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయులని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కందుకూరి 161వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రిన్సిపల్ మాట్లాడారు. సతీసహగమనం, బాల్యవివాహాలను నిర్మూలించడంలో వీరేశలింగం ఎంతగానో కృషి చేశారని స్మరించారు. కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇస్తే..!

- కుప్పాన్ని మరింత ముందంజలో ఉంచుతా
- ఎన్నికల ప్రచారంలో కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్



ప్రచారంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు

కుప్పం రూరల్/కుప్పం: నియోజక వర్గ ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే కుప్పాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని వై ఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం ఆయన కుప్పం మండలంలోని టి.సదుమూరు, హెచ్.కొటాలులో తన సతీమణి దుర్గతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే మంగళవారం రాత్రి కుప్పంలోని 19 వార్డులో ఇంటింటా ప్రచారం కరపత్రాలు అందజేసి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ, మూడు దశాబ్దాల పైచిలుకు చంద్రబాబునాయుడు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నా, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా ఆయన కుప్పం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే కుప్పాన్ని అన్ని నియోజక వర్గాలకంటే ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. కుప్పంకు శాశ్వత సాగు, తాగునీటి వసతి కల్పించలేని చంద్రబాబు ఓటు వేయాలని ఏ ముఖం పెట్టుకుని అడుగుతారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమ పరంగా ఏమిటనేది ప్రత్యక్షంగా ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో తన కుటుంబం వెనుకంజ వేయక ప్రజలకు అన్నివిధాలా ఆదుకుందని, ధైర్యం చెప్పామని, అయితే చంద్రబాబునాయుడు మాత్రం హైదరాబాద్‌ను వీడి ఇక్కడి ప్రజలను పలకరించిన పాపానపోలేదని గుర్తుచేశారు. కరోనా అనంతరం చుట్టపుచూపుగా ఆయన వచ్చి వెళ్తున్నారనేది గుర్తెరగాలని కోరారు. తాను కుప్పంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేశానని, చంద్రబాబు తన పాలనలో చేయలేనివన్నీ చేతల్లో చేసి చూపించామని అభివృద్ధి పనులను ఉదహరించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ శరవణ, నాయకులు హెచ్‌ఎం మురుగేష్, శీను, తిమ్మరాయప్ప, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, జెడ్పీటీసీ శరవణ, నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

భరత్ గెలుపు కోసం..

రామకుప్పం: వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రామకుప్పంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. టీడీపీ ఇచ్చిన ఆచరణ సాధ్యం కాని హామీలను నమ్మరాదని, భరత్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ మురళీకృష్ణ, పార్టీ మండల పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షుడు అప్పి, వార్డు సభ్యులు ప్రసాద్, అబ్దుల్, గోపీకృష్ణ, నేతలు సిద్ధప్ప, న్యాయవాది తన్వీద్, తజీముల్ పాషా, వెంకటాచలపతి, ఏజస్, జబీవుల్లా, గయాజ్, నయాజ్ ,శంకర్, పెనువేలు సింహ, రఘు పాల్గొన్నారు.







ఎన్నికల ప్రచారం చేస్తున్న భరత్ దంపతులు, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారంలో భరత్, రామకుప్పంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

18న వెంకటేగౌడ నామినేషన్



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

పలమనేరు: పలమనేరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా వెంకటేగౌడ గురువారం ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయనున్నారని, నియోజకర్గంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యేతో కలసి పలమనేరులో ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అందరూ అందరం ఏకతాటిపై నిలబడి వెంకటేగౌడ విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ చంద్రశేఖర్, నియోజకవర్గ కో–కన్వీనర్ క్రిష్ణమూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



- అర్జున తపస్మాన్

తపస్మాన్ వద్ద పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు

పలమనేరు: మండలంలో టి.వడ్డూరులోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞంలో భాగంగా మంగళవారం అర్జున తపస్మాన్ కార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఆలయం వద్ద గణపతి హోమం, కలశస్థాపక, తపస్మాన్ వద్ద పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొన్నారు. ఆయనకు గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వేడుకగా అర్జున తపస్మాన్ నిర్వహించారు. పద్యాలు ఆలపిస్తూ ఒక్కో మెట్టు ఎక్కి, తపస్మాన్ పైకి చేరుకున్న అర్జున వేషధారి విసిరిన నిమ్మకాయలు, పూలు, విబూది పండ్లు మొదలైన దక్కించుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాలాజీనాయుడు, సర్పంచ్ మునస్వామి, నాయకులు ఆది, ఈశ్వర్‌రెడ్డి, చిట్టినాయుడు, రాహుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై దృష్టి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీనివాసులు

శాంతిపురం: వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు కోరారు. మంగళవారం వైస్ ఎంపీపీ పట్టాభి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ మాట్లాడారు. గ్రామాల్లో నీటి వనరుల కల్పన పనులకు ఎన్నికల అధికారుల ముందస్తు అనుమతి విధిగా పొందాలని చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న తరుణంలో తాగు సమస్యలు మినహా ఇతర అంశాలు చర్చించరాదని ఎంపీడీఓ మైథిలి చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సరస్వతి, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు నిసార్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, పీఏసీఎస్ చైర్మన్ మునిరత్నంగౌడు, ఏవీ జయరాం పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘించొద్దు

కుప్పం: ఎన్నికల నామినేషన్ గురువారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అందరూ ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే నామినేషన్ హాల్‌లోకి అనుమతిస్తామని, నామినేషన్ కేంద్రానికి 100 అడుగుల దూరంలో రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉండాలన్నారు. నామినేషన్ కోసం ర్యాలీలు, ప్రచార రథాలకు తప్పని సరిగా అనుమతి పొందాలన్నారు. 18 నుంచి 25వ తేదీ వరకు రోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తామన్నారు.

పోలింగ్ కేంద్రాలపై సమీక్ష

రొంపిచెర్ల: పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని తహసీల్దార్ మోహీద్దీన్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలకు సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలపై సమీక్షించారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు రాలేని 85 ఏళ్లు పైబడిన వారిని, వికలాంగులను బీఎల్‌ఓలు గుర్తించి నివేదిక ఇస్తే వారికి ఇంటి వద్దే ఓటు వేస్తే సౌకర్యం కల్పించే అవకాశం ఉందన్నారు. డీటీ లోకేష్, వెంకటరమణారెడ్డి, ఆర్ఐ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

మేలు చేసే ప్రభుత్వమే రావాలని..



పులిచెర్ల(కల్లూరు): మేలు చేసే వారినే ఎన్నికల్లో ప్రజలు ఎన్నుకోవాలని పాస్టర్లు ప్రార్థనలు చేశారు. మంగళవారం కల్లూరు బీసీ కాలనీలోని చర్చిలో పలువురు పాస్టర్లతో కలిసి ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రం, దేశం కోసం ప్రార్థనలు చేసినట్లు కల్లూరు పాస్టర్ ధనరాజ్ తెలిపారు. మంచి ప్రభుత్వాలు వస్తే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ప్రజలకు న్యాయం



వి.కోట: ఎన్నికల ప్రచారం చేస్తున్న పావనీగౌడ



బైరెడ్డిపల్లె: చప్పిడిపల్లెలో ప్రచారం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ

వి.కోట: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ అన్నారు. మంగళవారం ఆమె వి.కోట మేజర్ పంచాయతీలోని గాండ్లపల్లె కొత్తూరు, పాపేపల్లెలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి, ఫ్యాను గుర్తుకు ఓట్లేసి మరోసారి ఎమ్మెల్యేగా తన భర్తను, ఎంపీగా రెడ్డెప్పను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో రహదారులు, తాగునీటి సరఫరా, మురుగు కాలువలు దుస్థితిలో ఉండేవని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఆ సమస్యలపై దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించిందని, ఐదేళ్ల పాలనలో వెంకటేగౌడ పలు పర్యాయాలు గ్రామాలకు వచ్చి ప్రజా సమస్యలు తెలుసుకుని ఎన్నో పరిష్కరించారని, గతంలో ఏ ఎమ్మెల్యే కూడా ప్రజలతో ఇంతగా మమేకమైన దాఖలాలు లేవని ప్రజలు గుర్తెరిగి, వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, సర్పంచ్ పీఎస్ లక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్ఏ గౌస్, వైస్ ఎంపీపీ తమీమ్, మండల మహిళాధ్యక్షురాలు శశికళ, నాయకులు కిషోర్, సుబ్రమణ్యం, కుమార్‌రాజా, పూలనాగ, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు.

వెంకటేగౌడను గెలిపించాలని..

పలమనేరు: వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి జగనన్న మరోసారి ఎమ్మెల్యేగా వెంకటేగౌడను గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. స్థానిక 20 వార్డులో కౌన్సిలర్ మురళీకృష్ణ, రమేష్‌రెడ్డి, మండలంలోని మండిపేట కోటూరులో గోవిందస్వామి నాయుడు, కొలమాసనపల్లె పంచాయతీలో అక్కడి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. సీఎం జగనన్న పాలనలో ప్రజలకు చేసిన మేలు, అభివృద్ధిని తెలియజేశారు. నాయకులు అమరనాథరెడ్డి, మనోజ్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం, వైస్ సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు: కొలమాసనపల్లె పంచాయతీలో..

చప్పిడిపల్లెలో..

బైరెడ్డిపల్లె: పలమనేరు ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ గెలిపించాలని కోరుతూ మండలంలోని చప్పిడిపల్లె సచివాలయ పరిధిలోని గ్రామాల్లో రాజంపేట వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రూప, నారాయణస్వామి, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు విజయమ్మ, బాలక్రిష్ణగౌడు, రమణారెడ్డి, రాజప్ప, వెంకటేష్, ఎంపీటీసీలు సుజాత, నాగరాజు, జగదీష్, పార్టీ నేతలు అశోక్‌రెడ్డి, బాలక్రిష్ణ, జయకుమార్‌రెడ్డి, తబ్రాజ్, ఫైజుల్లా, కేశవులు, కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





పలమనేరు: మండిపేటకోటూరులో ప్రచారం చేస్తున్న నాయకులు, పలమనేరు: 20వ వార్డులో..

కృషితో లక్ష్యసాధన



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: విద్యార్థులు ఒక లక్ష్యం నిర్దేశించుకుని దాని సాధనకు పట్టుదలతో కృషి చేసి సాధించాలని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక శాంతినికేతన్ పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ఉత్తమ గుణాలను అలవరచుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఉండాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ అరేళ్ల జయప్ప పాల్గొన్నారు.

పంటలపై ఏనుగుల దాడి

సదుం: పంటలపై ఏనుగులు దాడి చేసిన సంఘటన సోమవారం రాత్రి నాయినవారిపల్లెలో చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం దీనిని గుర్తించారు. వాటి దాడిలో టమాట, కొబ్బరిచెట్లు, పైపులైన్లు దెబ్బతిన్నట్టు పలువురు బాధిత రైతులు తెలిపారు.

కుప్పంలో 4 రైళ్ల స్టాపింగ్‌కు అనుమతి

కుప్పం: కుప్పం ప్రజలకు శుభవార్త. దూరప్రాంతాలకు వెళ్లడానికి ఇప్పటివరకు స్టాపింగ్ లేని కొన్ని రైళ్లను కుప్పం రైల్వే స్టేషన్‌లో నిలిపేందుకు రైల్వే ఉన్నతాధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అలాగే కుప్పం నుంచి బెంగళూరుకు నడుస్తున్న పుష్‌పుల్‌ను మరో ట్రిప్ నడిపేందుకు అనుమతించారు. వివరాలు..కుప్పంలో కొన్ని రైళ్లకు స్టాపింగ్ సౌకర్యం కల్పించాలని సాయిమాత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు రీజినల్ మేనేజర్, డీఆర్‌ఎంలకు ఎమ్మెల్సీ భరత్‌తో కలిసి గత నెలలో సమస్యలు నివేదించారు. వీరితో పాటు ఎంపీ రెడ్డెప్ప రైల్వే బోర్డు మెంబర్‌గా కుప్పం రైల్వేస్టేషన్‌లో కొన్ని రైళ్లను నిలపాలని రైల్వే బోర్డును కోరారు. ఈ నేపథ్యంలో రైల్వే ఉన్నతాధికారులు స్పందించారు. కుప్పం మీదుగా వెళ్లే దాదర్ ఎక్స్‌ప్రెస్, వాస్కో, చెన్నై మెయిల్, హుబ్లీ రైళ్లకు స్టాపింగ్‌కు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పుష్‌పుల్ అదనంగా మరో ట్రిప్ నడిపేందుకు అనుమతించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



బైరెడ్డిపల్లె: వైఎస్సార్‌సీపీలో చేరిన యువకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మురళీకృష్ణ

బైరెడ్డిపల్లె: మండలంలోని చప్పిడిపల్లె గ్రామస్తులు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ నేతలు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన తెలుగుదేశం పార్టీకి చెందిన ఏకాంబరం, లోకేష్, నేతాజి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

పలమనేరులో..

పలమనేరు: 20 వార్డుకు చెందిన మనోజ్, ప్రకాష్ రెడ్డి సోమవారం ఆ వార్డు కౌన్సిలర్, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. తాము ఇంతకాలం తటస్థులుగా ఉన్నామని, జగనన్న పాలన నచ్చి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

రాహు కేతు పూజలు

రామకుప్పం: స్థానిక శ్రీవల్లీదేవసేన సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం భక్తిప్రపత్తులతో రాహు కేతు పూజలు నిర్వహించారు. ఇక్కడ స్వామివారు ఏడు శిరస్సుల నాగుపాము ఆకారంలో భక్తులకు దర్శనమివ్వడం ప్రత్యేకత. భక్తులు విరివిగా పూజలు చేశారు.

వైఎస్సార్ సీపీకి పట్టం కట్టండి



పుంగనూరు: రాగానిపల్లె పంచాయతీలో ప్రచారం చేస్తున్న భాస్కర్‌రెడ్డి, నాయకులు



పుంగనూరు: మేలుపట్లలో ప్రచారం చేస్తున్న విశ్వనాథ్, పెద్దిరెడ్డి, అలీమ్‌బాషా



పుంగనూరు: ఎన్ఎస్‌పేటలో ప్రచారం చేస్తున్న నాగభూషణం, ఫకృద్దీన్ షరీఫ్

- మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి గెలుపు కోసం జోరుగా ప్రచారం

పుంగనూరు: మే 13న జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్తంశెట్టి విశ్వనాథ్ కోరారు. మంగళవారం పట్టణంలోని మేలుపట్లలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, వైస్ చైర్‌పర్సన్ లలితతో కలసి ఇంటింటా విశ్వనాథ్ కరపత్ర ప్రచారం చేశారు. అలాగే పట్టణంలోని ఎన్ఎస్ పేటలో రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్ షరీఫ్, ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు నటరాజ, నరసింహులు, విజయభారతి, జేపీ యాదవ్, రేష్మా, సాజిదాబేగం, కాళిదాసు, సుప్రియ, రెడ్డెమ్మ, రాఘవేంద్ర, ఆదిలక్ష్మి, పద్మావతి, మండలంలోని రాగానిపల్లె పంచాయతీలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు జయరాం, పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లె చెంగారెడ్డి, సచివాలయాల కన్వీనర్లు రాజశేఖర్‌రెడ్డి, వరదారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము తదితరులు పాల్గొన్నారు.


చౌడేపల్లె మండలంలో..

చౌడేపల్లె: మండలంలోని గడ్డంవారిపల్లెలో మంగళవారం చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగాలంటే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ భాగ్యవతి, ఎంపీటీసీ శ్రీరాములు, నేతలు రెడ్డెప్పరెడ్డి, సుబ్బారెడ్డి, గిరిబాబు,పెద్దన్న పాల్గొన్నారు.

చౌడేపల్లె టౌన్ నాయునివారిపాళ్యంలో..

జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, పార్టీనేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీటీసీ రూపారేఖ, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, సర్పంచ్ వరుణ్‌భరత్, బోయకొండ పాలక మండలి డైరెక్టర్ పవన్, నేతలు హరీష్‌రాయల్, భాస్కర్, మురళి, శ్రావణి పాల్గొన్నారు. కాగతి పంచాయతీలో డీసీసీ బీ డైరెక్టర్ రమేష్‌బాబు, సర్పంచ్ షంషీర్, నేతలు గిరిబాబు, చిన్నప్ప, నారాయణరెడ్డి ప్రచారం చేశారు.

సదుం మండలంలో..



సదుం: ఊటుపల్లె ఇందిరమ్మ ప్రచారం



కంభంవారిపల్లెలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి

సదుం: మండలంలోని ఊటుపల్లె, కంభమవారిపల్లె పంచాయతీలలో మంగళవారం మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపిస్తే మండలం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, యూత్ కన్వీనర్ వినోద్, సర్పంచులు శ్రీనివాసులురెడ్డి, రెడ్డిదీప, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, శ్రీలత, హరిప్రసాద్ రెడ్డి, ఎల్లారెడ్డి, నరేష్, అన్నారెడ్డి, మహేష్, మురళీ మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



చౌడేపల్లె: గడ్డంవారిపల్లెలో ప్రచారం చేస్తున్న కిషోర్‌బాబు తదితరులు



చౌడేపల్లె: నాయునివారిపాళ్యంలో ప్రచారం చేస్తున్న రుక్మిణమ్మ తదితరులు



చౌడేపల్లె: కాగతిలో ప్రచారం చేస్తున్న పార్టీ నేతలు